క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో ఆలయ సింహద్వారం ప్రతిష్ఠ


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తదితరులు

సాక్షి,పాడేరు: పాడేరులోని మోదకొండమ్మతల్లి ఆలయం సింహద్వారానికి కొత్త గుమ్మం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు దంపతులతో పాటు భక్తులు ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్ఠించారు. షెయిన్ యూనివర్స్ యాజమాని మీసాల దుర్గాప్రసాద్, వరలక్ష్మి కుటుంబం రూ.3లక్షలతో గుమ్మం ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఉషారాణి, ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రహ్మణ్యశాస్త్రి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సింహాచలంనాయుడు, రమాదేవి దంపతులు, ఆలయ నిర్మాణ స్థలదాతలు సింహచలమమ్మా,డాక్టర్ శివప్రసాద్‌పాత్రుడు పాల్గొన్నారు.

జి.మాడుగుల: సొలభంలో టీటీడీ, దేవదాయ ధర్మాదాయశాఖ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఏఈ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత


వృద్ధునికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంతబాబు తదితరులు

అడ్డతీగల: పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో ఆదుకుంటుందని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు.అడ్డతీగలలో నాలుగు మండలాలకు చెందిన 20 మందికి రూ.13.19 లక్షల చెక్కులను వారు బుధవారం అందజేశారు. బాధితులను ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి సాయం చేసినట్టు ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు చెప్పారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

కూనవరం: మండలంలోని టేకుబాక, పాత వెంకటాయపాలెంలలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య ఆదేశాల మేరకు డాక్టర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, దివాకర్, సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల వితరణ



ముస్లిం మహిళలకు నిత్యావసరాలు అందజేస్తున్న జమాల్‌ఖాన్

చింతూరు: రంజాన్ మాసం పురస్కరించుకుని స్థానిక జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతూరు, చట్టి, ఎర్రంపేట గ్రామాలకు చెందిన పేద ముస్లింలకు నిత్యావసర సరకులను బుధవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పేదలకు సాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు ఇజాజ్ అహ్మద్, ట్రస్ట్ సభ్యులు సుభానీ, ఇమ్రాన్‌ఖాన్, అఖిల్, షాజహాన్, రియాజ్, బాషా తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లక్ష్మి

రంపచోడవరం: రంపచోడవరంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి విద్యార్థులకు కిడ్నీ పనితీరు, కిడ్నీ వ్యాధులపై బుధవారం అవగాహన కల్పించారు. పిల్లలు ఎక్కువగా నీరు తాగాలని తెలిపారు. రక్తంలో క్రిటినైన్ శాతం ఎక్కువగా ఉంటే ప్రమాదమని తక్షణమే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.పౌష్టికాహారంతోనే ఆరోగ్యం కలుగుతుందన్నారు. హెచ్ఎం ప్రేమ్‌కుమార్, కో–ఆర్డినేటర్ మనీషాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్


లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళ భాగ్యలక్ష్మి


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు తదితరులు


జి.మాడుగులలో చేయూత చెక్కును అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

- ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి
- ఘనంగా వైఎస్సార్ చేయూత సంబరాలు
- స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ

పాడేరు : రాష్ట్ర ప్రజల సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం పాడేరు పట్టణంలోని మోదకొండమ్మ ఆలయం ప్రాంగణంలో వైఎస్సార్ చేయూత సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల ఆర్థిక స్థితిగతులు మార్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ప్రధానంగా ఇల్లాలే ఇంటికి వెలుగు అనే నానుడిని నిజం చేస్తూ మహిళల పేరిటా పథకాలు రూపకల్పన చేసి సంక్షేమ నిధులు వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నారు. పాడేరు మండలంలో 3005 మంది మహిళలకు వైఎస్సార్ చేయూత నాలుగవ విడత కింద రూ.20కోట్లు నిదులు విడుదలైందన్నారు. ఈ సొమ్మును వృదా చేయకుండా భవిష్యత్ అవసరాల కోసం ఉపయోగపడే యూనిట్లను నెలకోల్పాలని సూచించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. జై జగన్, జైజై జగన్, థాంక్యూ సీఎం సర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ మురళి, ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ్లన్నదొర, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, వెలుగు ఏపీఎం ఈశ్వర్‌నాయుడు, పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో పాడేరు, అరకులోయ, రంపచోడవరం ఆమె మాట్లాడుతూ మండలంలో వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మొత్తం రూ.18.01కోట్లు లబ్ధిదారులకు అందజేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా నాలుగో విడత జమ అయిన వైఎస్సార్ చేయూత రూ.5.19కోట్ల చెక్కును డ్వాక్రా సంఘ మహిళలకు అందజేశారు. చంద్రబాబు హయాంలో ఒక్క సంక్షేమ పథకం అమలుచేసిన దాఖలాలు లేవని, జగనన్న పాలనలో నవరత్న పథకాలతో అనేక పథకాలను అమలుచేయడంతో పాటు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా చెంతకే ప్రభుత్వ సేవలందించారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. ఏపీఎం సుందరమ్మ తదితరులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని సన్మానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతరావు, కొండబాబు, ఎంపీటీసీ సభ్యులు సన్యాసిదొర, చిన్నారావు, ఏపీఎం సుందరమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, జెసీఎస్ ఇన్‌చార్జీ కళ్యాణం, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రామకృష్ణ, నాయకులు సాయి, చిన్నబాబు ఆచారి, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు చేయూత పథకాన్ని సీఎం జగనన్న అమల్లోకి తీసుకొచ్చి ఆర్థిక సాయమందించారన్నారు. అడ్డతీగల, రాజవొమ్మంగి, వై.రామవరం, గంగవరం మండలాలకు చెందిన 8117 మంది డ్వాక్రా సంఘ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15.22 కోట్ల సొమ్ము చెక్కును అందజేశారు. నాలుగు మండలాల పరిధిలో జగనన్న ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలనలో రూ.80 కోట్లు చేయూత పథకం కింద అందజేసిందన్నారు. నియోజకవర్గంలో రూ.160 కోట్లు ఈ విధంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనికి వేశారన్నారు.వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రంపచోడవరం నియోజకవర్గంలో రూ.1500 కోట్లు లబ్ధిదారులకు అందించారన్నారు. ఎన్నడూ చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో నియోజకవర్గ వ్యాప్తంగా 1900 మంది గిరిజనులకు 47 వేల ఎకరాల కొండపోడు హక్కు పత్రాలు ఇచ్చిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి


కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చింతపల్లిరూరల్: గీతాంజలి ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఎంపీపీ కోరాబు అనూషదేవి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ సోషల్ మీడియాలో నవరత్నల పథకాల్లో భాగంగా గీతాంజలికి సొంతింటి కలను జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చిన ఆనందాన్ని వ్యక్తం చేసిందన్నారు. ఈ తరుణంలో ఆమెపై టీడీపీ సోషల్ మీడియా ట్రోల్ చేసి మానసికంగా హింసించారన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఆమె ఎదుర్కొన్న పరిస్థితి మరే మహిళకు రాకోడదన్నారు. గీతాంజలి మృతితో అనాధులైన ఇద్దరు ఆడపిల్లలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.20 లక్షలు పరిహారం ప్రకటించి అండగా నిలిచారన్నారు. గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ ధారలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వంతెన ప్రారంభం


వంతెనను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, తదితరులు

దుంబ్రిగుడ(అరకులోయటౌన్): మండలంలోని కంద్రూం పంచాయతీ పరిధిలోని జాకరవలస సమీపంలోని వంతెనను ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ చటారి జానకమ్మ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రా–ఒడిశా రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడే వంతెన పూర్తి కావడం ఇరు రాష్ట్రాల ప్రజల కల సాకారమైందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఈ వంతెన నిర్మాణానికి నోచుకోకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చొరవతో రూ.5.80 కోట్లతో ఈ వంతెన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. స్థానికులతో పాటు ఒడిశా రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు. వంతెన అందుబాటులో రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పీఆర్ డిఈఈ రవికుమార్, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, పి.లలిత, కంద్రూం సర్పంచ్ హరి, ఎంపీటీసీ సభ్యురాలు జి.విజయ, పశుసంవర్థక శాఖ జిల్లా డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, పీఏసీఎస్ చైర్మన్ మొద్దు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరావు, నాయకుడు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి సర్వే


స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రామకృష్ణ

చింతపల్లిరూరల్: మండలంలోని అంతర్ల గ్రామంలో ఎన్‌హెచ్–516 పనుల్లో రహదారికి ఆనుకొని ఉన్న అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు జాతీయ రహదారి సిబ్బందితో కలిసి బుధవారం తహసీల్దార్ రామకృష్ణ భూసర్వే చేశారు. జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ ఉన్న గ్రామాల్లో ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి జాతీయ రహదారి విభాగం ముందుకు వచ్చిందన్నారు.ఈ మేరకు భూసర్వే చేపడుతున్నామన్నారు.

పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి


అట్టలు, పెన్నులను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు, డీటీ సత్యనారాయణ


విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులు పంపిణీ చేస్తున్న సురేష్‌కుమార్, తదితరులు

కొయ్యూరు: మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల బాలురు–2లో పదో తరగతి విద్యార్థులకు ఆర్ఎస్ డీటీ దుమంతి సత్యనారాయణ తన సొంత నిధులతో సమకూర్చిన పరీక్ష అట్టలు, పెన్నులను తహసీల్దార్ రాజేశ్వరరావు బుధవారం అందజేశారు. తహసీల్దార్ రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా డీటీ సత్యనారాయణ సేవలను తహసీల్దారుతో పాటు పాఠశాల హెచ్ఎం బాలమురళీకృష్ణ అభినందించారు. ఏఎస్‌వో చైతన్య, వీఆర్‌వో పండయ్య, బాలకృష్ణ, వార్డెన్ వేణు, ఉపాధ్యాయులు బాలరాజు, కృష్ణ, సాల్మన్‌రాజు, కిరణ్ పాల్గొన్నారు.

దుంబ్రిగుడ (అరకులోయటౌన్): మండలంలోని అరకు సంతబయలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్లాంక్‌లు, పెన్నులను డాక్టర్ వైఎస్సార్ టీఎస్సార్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబారికి సురేష్ కుమార్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా, ప్రత్యేక శ్రద్ధతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. హెచ్ఎం ఎం.జాన్, ఉపాధ్యాయుడు పాల్, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోటలో వెలసిన గంగమ్మతల్లి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్, తహసీల్దార్ రఫీ, సర్పంచ్ రమేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శంకర్‌రావు, కార్యదర్శి నీలకంఠం, వర్తక సంఘం అధ్యక్షుడు ప్రసన్నకుమార్‌ల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ఉత్సవ, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శంకర్‌రావు మాట్లాడుతూ హుండీ లెక్కింపులో రూ.30,022లు ఆదాయం వచ్చినట్టు చెప్పారు. గంగమ్మతల్లి ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డీటి అప్పలరాజు, ఆర్ఐ రవికుమార్, కమిటీ సభ్యులు మధన్, నానిబాబు, సురేష్, రామ్మూర్తి, విజయ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి


రంగశీలలో చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్న పీడీ సూర్యలక్ష్మి


వైఎస్సార్ పోషణ్ కిట్‌ను ఇస్తున్న సీడీపీవో


సీమంతాలు నిర్వహిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగాదేవి, తహసీల్దార్ శ్రీమన్నారాయణ

హుకుంపేట/కొయ్యూరు/గంగవరం: పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా హుకుంపేట, కొయ్యూరు, గంగవరం ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఆయా ప్రాంతాల్లో సీడీపీవో బాలచంద్రమణిదేవి, ఐసీడీఎస్ పీవోలు సూర్యలక్ష్మి, విజయకుమారి, లక్ష్మీ తదితరులు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను అనర్థాలను వివరించారు. వైఎస్సార్ పోషణ్ సరకులను పంపిణీ చేశారు. గంగవరం జరిగిన కార్యక్రమంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, వైస్ ఎంపీపీ గంగాదేవి తదితరులు పాల్గొన్నారు. తృణధాన్యాలతో వేసిన శిశువు చిత్రం ఆకట్టుకుంది.

అధికారుల బాధ్యతల స్వీకరణ

అనంతగిరి: మండలంలోని బుధవారం ఎంపీడీవోగా నగేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఉన్న ఎంపీడీవో శ్రీహర్షిత్ ఉన్నత చదువుల నిమిత్తం సెలవుపై వెళ్లారు. ఆయన స్థానంలోని నగేష్ ఎంపీడీవో బాధ్యతలను స్వీకరించారు. మండల అభివృద్ధికి పాటుపడతానని, గతంలోని ఇక్కడే ఎంపీడీవోగా పనిచేశానని, మండలపై పూర్తి అవగాహన ఉన్నట్టు నగేష్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించి నగేష్‌కు ఏవో లక్ష్మీనారాయణ, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎస్ఐగా శ్రీధర్ బాధ్యతల స్వీకరణ

వీఆర్ పురం : వీఆర్ పురం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కె.శ్రీధర్ నియమితులైయ్యారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన టి.దుర్గాప్రసాద్ బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి కూనవరం ఎస్ఐ బి.వెంకటేష్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగా ఏలూరు ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీధర్ ప్రస్తుత బదిలీల్లో భాగంగా ఎటపాక సర్కిల్‌కి బదిలీపై వచ్చారు. ఆయన ఎస్ఐగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


మాట్లాడుతున్న పాడేరు సమన్వయకర్త విశ్వేశ్వరరాజు


పథకాలను వివరిస్తున్న శెట్టి అప్పాలు, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, నాయకులు


సాడేక్‌లో పర్యటిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బుంగాపుట్టులో గిరిజనులతో మాట్లాడుతున్న నాయకులు


సంతారిలో పర్యటిస్తున్న నాయకులు

పాడేరు అసెంబ్లీ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు

గూడెంకొత్తవీధి: ఎన్నికలు వస్తున్న తరుణంలో ప్రతిపక్ష మోసగాళ్లు మాయమాటలు చెప్పడానికి మీ ముందుకు వస్తారని, ఓట్ల కోసం చెబుతున్న మాయమాటలు నమ్మవద్దని.. ప్రజా సంక్షేమమే పరమావధిగా సుపరిపాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని పెదవసల పంచాయతీ పిల్లిగొంది, సంకాడ పంచాయతీ గోవాడ, చిత్తమామిడి, డింగిరాయి, కుమ్మరాపల్లి, సంకాడ కొత్తూరు, చినజడుమూరు వసువాడ గ్రామాల్లో బుధవారం పర్యటించారు. మేం సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయినకుమారి, చింతపల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, మండల కన్వీనర్ పోతురాజు, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్, సర్పంచ్‌లు రామకృష్ణ, కృష్ణవంశీ, నాయకులు బాబూరావు, చంద్రరావు, మత్స్యరాజు, కృష్ణారావు, బెన్నిబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తభల్లుగుడ, సుంకరమెట్ట పంచాయతీల్లో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ స్థానిక నాయకులతో పర్యటించారు. ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామాల్లో పర్యటిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మాటలు నమ్మవద్దన్నారు. ఎంపీటీసీ సభ్యులు సత్రుగున్, రాంచందర్, నాయకులు గాసి, రామరావు, రామ్మూర్తి, రాంబాబు, పూర్ణ, లచ్చు, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండలంలోని సంతారి, పాతకోట పంచాయతీల్లో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, నాయకులు శోభ దర్మయ్యదొర, వెంకట్, రాజారావు, మహేష్, రాంబాబు తదితరులు పర్యటించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు గ్రామస్తులను కోరారు.

ముంచంగిపుట్టు: మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బుంగాపుట్టు పంచాయతీ రంగినిగుడ, గుర్రం గ్రామాల్లో జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్, కన్వీనర్ జగబందు, కొండలరావు, సర్పంచులు బాబూరావు, నీలకంఠం, ఎంపీటీసీ సభ్యులు కమల, పార్వతమ్మ పర్యటించారు. బుంగాపుట్టుకు పక్కా రహదారి సౌకర్యం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. నేతలు అప్పారావు, సుకదేవ్, పద్మరావు, తిరుపతి, సన్యాసిరావు, రాంప్రసాద్, పులిరాజు, సుందర్‌రావు తదితరులు

జి.మాడుగుల: మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా గున్నమామిడి సాడేక్, గడుతూరు గ్రామాల్లో సచివాలయ కన్వీనర్ గబ్బాడి శేఖర్, వలంటీర్ రాంబాబు పర్యటించి, సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను గ్రామస్తులకు అందజేశారు. సీఎం జగనన్న పాలనలో అందిన లబ్ధి గణాంకాలతో వివరించారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ముంచంగిపుట్టు: మండలంలోని వనగుమ్మ పంచాయతీ పనస గ్రామంలో ఎంపీపీ నిధులు రూ.5.లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులకు వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి, సర్పంచ్ మిల్కి బుధవారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వంతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

అరకులోయరూరల్: మండలంలోని మాదల పంచాయతీ ముసిరిగూడలో క్రీడాకారులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు పాంగి చిన్నారావు క్రికెట్ కిట్‌లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. మాజీ ఎంపీటీసీ సుందరరావు, మాజీ సర్పంచ్‌లు ప్రకాశరావు, ప్రసాద్, నాయకులు చిన్నయ్య, అప్పన్న, అశోక్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పనులు



మాట్లాడుతున్న మేనేజర్, ఉపాధి ఏపీవో

పెదబయలు: స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి, హార్టీకల్చర్ సిబ్బందితో ఏపీవో చిన అప్పలనాయుడు, హార్టికల్చర్ ప్లాంటేషన్ మేనేజర్ కెజియా బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని, వేతనాలు సకాలంలో అందజేయాలని, కూలీలకు 100 రోజుల పనిదినాలు కల్పించాన్నారు. హార్టీకల్చర్ ప్లాంటేషన్‌పై ఆశక్తి గల రైతుల వివరాలు సేకరించాలని కోరారు. సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డి వాముల దగ్ధం

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి శివారు అప్పన్న, గంగరాజులకు చెందిన రెండు వరి గడ్డి వాములు బుధవారం అగ్నికి ఆహుతయ్యాయి. ఎండిపోయిన ఆకులు కాలుతూ వ్యాపించిన అగ్ని కీలలు గడ్డివాముల వరకు విస్తరించడంతో ఈ ప్రమాదం జరిగినట్టు చెబుతున్నారు. సుమారు ఐదు ఎకరాల్లోని వరి గడ్డి (పశు గ్రాసం) పూర్తిగా దగ్ధమవడంతో సుమారు రూ. 10వేల ఆస్తి నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. ఈ మంటలు పక్కనే ఉన్న మరి కొన్ని గడ్డి వాములకు విస్తరించకుండ రైతాంగం మంటలను అదుపు చేశారు.